

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 3, డిసెంబరు, 2023 8 పేజీలు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-బద్వేల్ : అట్లూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీలలోని 25పోలింగ్ కేంద్రాలను బద్వేల్ ఆర్టీవో ఆకుల వెంకటరమణ శనివారంపరిశీలించారు. ఈరోజు రేపు ఓటర్ల స్పెషల్ క్యాంపియన్ వెరిఫికేషన్‌లో భాగంగా ఆయా గ్రామాల్లోని బిఎల్ఓలు సూపర్వైజర్లతో కలిసి ఓటరు నమోదు చేర్పులు మార్పులు గురించి వారితో చర్చించారు. అలాగే 18 సంవత్సరాల నుండి ప్రతి యువతి, యువకులు ఓటర్ నమోదు తప్పక చేయించుకోవాలని, ఈరోజు రేపు బిఎల్ఓలు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు తప్పక ఉంటారని ఓటర్లు చేర్పులు మార్పులు విషయాలపై అక్కడికి వెళ్లి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవిశంకర్,బిఎల్ఓలు మానస, వాణి, సుప్రజ, ప్రవంతి దొరబాబు సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ధ్యేయం

రాయచోటిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాధ రెడ్డి, కలెక్టర్ గిరీష లు.

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ధ్యేయమని రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లు అభిప్రాయపడ్డారు. శనివారం రాయచోటి పట్టణంలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఎంపి, ఎంఎల్ఏ ల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 120 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు, సుమారు 10 వేల మంది పట్టభద్రులైన యువతీ యువకులు ఉద్యోగ ఉపాధి కోసం పాల్గొన్నారు. మెగా జాబ్ మేళా ను జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాధ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, మైనారిటీ కమీషన్ చైర్మన్ ఇక్బాల్ అహమ్మద్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎం.చిదంబర్ రెడ్డి, జెడ్ పి టిసి లు వెంకటేశ్వర రెడ్డి, మాసన వెంకట రమణ, ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో రాష్ట్రం ముందంజలో నిలుస్తోందని ఎంపి మిథున్ రెడ్డి అన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా ఏడు వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం

జరిగిందన్నారు. రాయచోటి, పీలేరు, తంబల్లపల్లె , రాజంపేట, కోడూరు, మదనపల్లెలలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. తద్వారా వేలమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయచోటి పట్టణంలో రోజు రోజుకూ వ్యాపారాలు అభివృద్ధి చెందుచున్నాయన్నారు. సిబ్యాల సమీపంలో ఏపిఐఐసి కి వెయ్యి ఎకరాల భూములను కలెక్టర్ గిరీష సేకరణకు ముమ్మర చర్యలు చేపట్టారన్నారు. జెడ్ పి చైర్మన్ ఆకేపాటి అమరనాధ రెడ్డి అన్నారు. సీఎం జగన్ విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు. నీరుద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదన్నారు. యువత నైపుణ్యం పెంపొందించుకుని ప్రయివేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొంది జీవన పరిస్థితులను మెరుగుపరచు కోవాలన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ఆయా ఎంఎల్ఏ లతో కలసి ఎంపీ మిథున్ రెడ్డి జాబ్ మేళాలను ఏర్పాటు చేసి వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం అభినంద నీయమన్నారు. యువత కొత్త కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష తెలిపారు. జాబ్ మేళాలు యువతకు వరమని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీ మిథున్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయడం అర్షించేదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, ఎంపిడిఓ మల్ రెడ్డి, జిల్లా స్కిల్ డెవలెప్ మెంట్ అధికారి హరికృష్ణ, సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం ఏర్పాటు చేసిన వ్యవసాయ కళాశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పిసామని ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ఏపీకార్ల్ ఆవరణంలలోని వ్యవసాయ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. అనంతరం ఆయన అక్కడ ఏర్పాటు చేసిన విద్యార్థులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ కళాశాలలో 60 మంది విద్యార్థులతో బిఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారన్నారు. సౌకర్యవంతమైన ల్యాబ్‌లు తక్కువ సమయంలోనే అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచిపేరు తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ డాక్టరు సుధాకర్, జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్‌విఎస్ నాయుడు, ఫుడ్‌టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ సర్దార్‌బేగ్, ప్రొఫెసర్ డాక్టర్ కెవి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను అడ్డుపెట్టుకొని కిడ్నాప్ చేశారు

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ నెల 14 తేదీ పోలీసులను అడ్డుపెట్టుకుని కిడ్నాప్ చేశారని మీడియా చొరవతో వైరల్ కావడంతో నన్ను వల్లూరు పోలీస్ స్టేషన్ లో సిలిండర్ చేశారని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కిడ్నాప్ చేసి అంతమొందించాలని కిడ్నాప్ విషయం మీడియాలో రావడం వల్లూరు కేసు తెరపైకి తెచ్చారని తెలిపారు. సీఎం రమేష్ సబ్ జైలుకు వచ్చి కలవడం జరిగిందన్నారు. నేను అతనికి చెప్పిన విషయాలన్నీ మీడియాకు చెప్పారు అని తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రెస్ మీట్ పెట్టి అపద్దం చెబుతున్నారు. సిద్దార్థ్ కౌశల్ పేపరు మీద మాత్రమే ఎస్పి. జిల్లా అధికారికి ఎస్పీగా సిఐ అశోక్ రెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. నన్ను అరెస్టు చేసి డైరెక్ట్‌గా వల్లూరు పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లామని ఎస్పీ కాణిపాకంలో ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. నన్ను కిడ్నాప్ చేశాక మా పార్టీ నేతలు ఫోన్ చేసినా జిల్లా ఎస్పీ ఫోన్ ఎత్తలేదు అని తెలిపారు. సిఐ అశోక్ రెడ్డి కాల్ డేటా బయటకు తీయాలి అని తెలిపారు. పాయింట్ బ్లాక్ లో గన్ పెట్టి చంపుతామని పోలీసులు బెదిరించారని తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి జగన్ చంపాలని చూడడం దారుణమన్నారు. పులివెందులలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం చూసి జగన్ ఓర్వలేకపోతున్నారు. సమయం వచ్చినప్పుడు పులివెందుల ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

ప్రభుత్వ భూములకు భద్రత కరువు

చూసి చూడకుండగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

16 ఎకరాల భూమి ఆక్రమించిన అక్రమార్కులు

తూతూ మంత్రంగా స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : గతంలో ప్రభుత్వం స్థలం ఖాళీగా ఉందా అయితే ఏసెయ్ పాగా అంటూ కొందరు అక్రమార్కులు 16 ఎకరాలలో ఉన్న మట్టిని తవ్వేశారు. ఆనాడు రెవిన్యూ అధికారులకు రైతు ఫిర్యాదు ప్రభుత్వ సంబంధిత హెచ్చరిక బోర్డును ఆనాడు తహసిల్దార్ విజయ్ కుమార్ ఏర్పాటు చేశారు. అయితే ఇవన్నీ కాదు మాకు మేమే ఇక్కడ తహసిల్దార్ ఇక్కడ మా దర్బారే చెల్లుతుంది అంటూ అక్రమార్కులు ఆ 16 ఎకరాలు భూమిపై కన్ను వేశారు.మండలంలోని యల్లారెడ్డిపల్లి లో రూ.కోట్లు విలువచేసే 16 ఎకరాల భూమి ఆక్రమించిన అక్రమార్కులు. విషయం వెలుగు చూసింది రాత్రిపూటలనే వ్యవసాయం చేయటం జరుగుతుంది. హెచ్చరిక బోర్డులు తొలగించడం అనుమానం రాకుండా అదే ప్రదేశంలో హెచ్చరిక ఏర్పాటు చేయడం జరుగుతుంది.సర్వే నంబర్ 569 లో 16.8 సెంట్లు నాగరాజు వెంకటేశ్వర్లు సుబ్బరాయుడు అను వ్యక్తులు ఆక్రమించారు. యదేచ్ఛగా అదే స్దలంలో బోరువేసి పంట సాగు చేయడాని సిద్దపడ్డారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందనలో ఫిర్యాదు చేసిన పేరుకు మాత్రమే స్పందన ఆ గ్రామ రెవెన్యూ అధికారి రామకృష్ణ వచ్చినట్లు స్పందనలో సమాధానం రాసుకోవచ్చు ప్రభుత్వ భూములకు భద్రత కరువుతోపాటు చూసి చూడనట్లు రెవెన్యూ అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పందన అనే కార్యక్రమాన్ని రూపొందించి ప్రజలకు కష్టాలు తీర్చేందుకు ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పందన కార్యక్ర మాన్ని నిర్వహించారు. అయితే స్పందనలో అర్జీ సమర్పించిన తర్వాత ఆ అర్జీ దారునికి సరైన సమాధానం లేదా ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాలను ఆ స్పందన అర్జీలో సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారుల నుండి ఉన్నత అధికారుల వరకు ఆ స్పందన అర్జీలో పొందుపరచాల్సిన అవసరం ఎంతో ఉందని అధికారికంగా నాయకులు తెలుస్తున్నారు. అయితే కమలాపురం రెవెన్యూ పరిధిలో స్పందన విశిష్ట స్పందన లభించడం లేదు స్పందన అర్జీ దారునికి సరైన సమాధానాలు లేకుండా అధికారులేవారికి వారే స్పందనలో అర్జీలో సమాధానం నింపుతూ స్పందన కార్యక్రమానికి మేము న్యాయం చేశామంటూ వాపోతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆ గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి. ఎల్లారెడ్డి తమ ఆవేదనను పత్రికా విలేకరులకు వ్యక్తపరిచారు. స్పందనలో అర్జి ఇచ్చినా అర్జి విచారనకోచ్చిన వీఆర్వో లక్ష్మీదేవి మాతో సంతకం చేయించుకోకుండానే అక్కడ ఏమి ఇంక్రోచ్మెంట్ జరగలేదని అర్జీ క్లోజ్ జరిగిందని ఆయన వివరించారు. ఇప్పటికైనా ఆ ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలని పత్రిక ద్వారా కోరుకుంటున్నామన్నారు. నీరు- చెట్టు లో తొవ్విన కాలువను మొత్తం పూర్తి చేశారు.

7న వి.ఎన్.పల్లెలో రైతులతో కలసి నిరసన

సాయినాథ్ శర్మ పిలుపు

విశాలాంధ్ర- కమలాపురం : నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు పోరాటం చేద్దాం నిజ వర్గ కేంద్ర పరిధిలోని వి.యన్. పల్లె అభిమానుల కార్యకర్తల సమావేశంలో సాయినాథ్ శర్మ పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ వి.ఎన్. పల్లెలో రైతులతో కలసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రజానాయకుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు "కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ" తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ గత అనేక దశాబ్దాలుగా కరువు పీడిత ప్రాంతంగా అతివృష్టి అనావృష్టి లాంటి అనేక ప్రకృతి వైపరీత్యాలకు లోనై ఇబ్బందులు పడుతున్న కమలాపురం ప్రాంతాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించే వరకు పోరాటం చేసి రైతన్నలకు అండగా నిలుద్దామని నియోజకవర్గంలోని వీరపనాయన పల్లె మండలం తన అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిఎన్ పల్లే మండల నాయకులు అడవిచెర్లోపల్లె చిన్న నారాయణరెడ్డి (సర్పంచ్), బేరి లక్ష్మయ్య, గండి రామకృష్ణయాదవ్ కాటసాని లక్ష్మిరెడ్డి, దివాకర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి,శివానందరెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అనిమల హరి, కిరణ్ రెడ్డి, రామయ్య, మొయిల చెరువు శ్రీరామ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, కృష్ణారెడ్డి, సిద్దేశ్వర్ రెడ్డి , ఊర్లుటూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకం అమెరికా దాక చేరింది

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ ఆగ్రహం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ నేతల అరాచకాలు, దాడులకు అంతులేకుండా పోయిందని, రాష్ట్రం నుండి అంతర్జాతీయ స్థాయికి ఆరాచకాలు చేరడం దుర్మార్గమైన చర్య అని టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కడప జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై గత నాలుగున్నర సంవత్సరాల వైకాపా పాలనలో దాడులు నిత్యకృత్యం అయ్యాయని మండిపడ్డారు. ఇపుడు అరాచకాలు అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం దుర్మార్గమని మండిపడ్డారు. అమెరికాలోని మిసోరి ప్రాంతంలో నరరూప రాక్షసుడు వైస్సార్ సీపీ సోషల్ మీడియా లీగల్ ఇంచార్జి సత్తార్ వెంకటేశ్వర్ రెడ్డి 20 సంవత్సరాల యువకుడిని పీవీసి పైపులతో ప్రతి రోజు కొడుతూ వేధింపులకు గురి చేసిన ఘటన వెలుగులోకి రావడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. భవిష్యత్ పై ఎన్నో ఆశలతో అమెరికా వెళ్లిన యువకుడిని వెంకటేశ్వర్లు రెడ్డి ఇంట్లో బంధించి చిత్రహింసలకు గురి చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి సైకో చర్యల వల్ల దేశ ప్రతిష్ట మంటగలిసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యథారాజా తథా ప్రజా అన్న చందంగా వైకాపా సైకోల తీరు తయారయిందని ధ్వజ మెత్తారు. సత్తార్ వెంకటేశ్వర్ రెడ్డి జగన్, సజ్జల భార్గవ రెడ్డిలతో దిగిన ఫొటోలే వైకాపాతో ఉన్న సంబంధాలకు నిదర్శనమన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు విదేశాల్లో తెలుగు జాతిని ఇనుమడింపచేసే స్థాయికి చేర్చితే, వైకాపా ఆ పార్టీ నేతలు తెలుగు జాతి పరువును మంటగలుపుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఇలాంటి దుర్మార్గులకు బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో టీడీపీ మీడియా కోర్డినేటర్ జనార్దన్, బెస్త సాధికారి కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజీర్,44 వ డివిజన్ ఇంచార్జి ఖాజా పీర్, బెస్త సాధికార కమిటీ సభ్యులు రాము, టీడీపీ నాయకులు హుస్సేన్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రొద్దుటూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఉదయం అఖిల భారత విద్యార్థి సమాఖ్య పట్టణ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు, సిపిఐ నాయకులు సుబ్బరాయుడు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానం అవలంబిస్తూ ఫాసిస్టు ద్వారా అన్నిటిని విద్యావ్యవస్థ లోనికి పంపుతున్నదని అందులో భాగంగా మొదట అశాస్త్రీయ భావాలకు అద్దం పడుతున్న నూతన జాతీయ విద్యా విధానం 2020 ని అమలు చేస్తూ తరువాత వైద్య రంగానికి సంబంధించి మెడికల్ విద్యలో ఇంటర్ జీవశాస్త్రం చదవకపోయినా ఎంబిబిఎస్ కు అర్హులేనని ఇవ్వడం, దీనికి మేధావులుగా జాతీయ మెడికల్ కమిషన్ ఆమోదం తెలుపుతూ తీర్మానించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రత్యేకంగా వైద్య విద్యను దాని ప్రమాణాలను దెబ్బతీసేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునుకున్నాయని రాష్ట్రంలో జగన్ సర్కార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లను ఏ,బీ,సీ కేటగిరీలతో ధనార్జన ప్రధానంగా చేయడం, యూనివర్సిటీ గ్రాండ్ ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలలో యూనివర్సిటీల యొక్క స్థాయి ప్రమాణాలు, విలువలు, పూర్తిగా విధ్వంసం చేస్తున్నదని, అన్నారు ప్రొఫెసర్ పోస్టుల భర్తీ విషయంలో సరైన రోస్టర్ పాటించకపోవడం అనేక సమస్యలకు దారితీస్తున్నదని అదేవిధంగా పాలక మండల సభ్యులను కూడా పార్టీ అనుయాయులు ను నియమించుకుంటూ, సామాజిక సాధికార యాత్ర చేపడుతున్న ప్రభుత్వం ఇది అని ఆంధ్ర రాష్ట్రంలో ప్రాథమిక విద్య మొదలు ఇంటర్ డిగ్రీ ఇంజనీరింగ్ అన్ని రంగాలలో విద్యార్థులకు జగన్ ప్రభుత్వం అమ్మ ఒడి, వసతి దీవెన విద్యా దీవెన, వంటి చేతి మార్పిడి పథకాల ద్వారా ఇంకెంతకాలము మా తల్లిదండ్రులను మోసం చేయలేవని, ఉన్నత విద్యకు ఉపకార వేతనాలు అందించని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వంతపాడుతూ విద్యావ్యవస్థలోని అశాస్త్రీ అంశాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న దిగజారుడు ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పీటర్, ప్రేమ్ కుమార్, బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి డి.ఆర్.డి.ఎ ఉన్నతాధికారి

పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-రాజంపేట : డిఆర్డిఏ మాజీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ యల్లటూరు శ్రీనివాసరాజు శనివారం మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాజంపేట నుండి శనివారం అత్యధిక వాహనాలు, వందలాది మంది కార్యకర్తలతో భారీగా మంగళగిరికి తరలి వెళ్లి అధినాయకుడి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారి అయిన యల్లటూరు వంటి వ్యక్తి పార్టీలోకి రావడం శుభ పరిణామమని తెలియజేస్తూ కండువా కప్పి శ్రీనివాసరాజును పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించాలన్న సంకల్పంతో రాజకీయ అరంగేట్రం చేయడం జరిగిందని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలాలు తనను ఆకర్షించాయని.. ప్రజాసేవకు తనకు సరైన వేదిక జనసేన పార్టీయేనని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సైనికుడిలా పని చేస్తానని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలో జనసేన జెండా ఎవరు వేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. శ్రీనివాసరాజు తండ్రి వెంకటరాజు సర్పంచ్ గా, సోదరుడు శివరామరాజు నందలూరు మండల ఉపాధ్యక్షులు గాను, జెడ్పిటిసి సభ్యులుగాను ప్రజలకు సేవలందించారు. ఇలా ఆది నుంచి శ్రీనివాసరాజుకు రాజకీయ నేపథ్యం కలిగి ఉండడమే కాక, తన ఉద్యోగ జీవితంలోనూ రాష్ట్ర స్థాయిలో మెండుగా పరిచయాలు కలిగిన వ్యక్తిగా, నియోజకవర్గంలో అందరికీ సుపరిచితుడిగా మంచి ప్రస్థానం ఉంది. ప్రజాసేవ కోసం రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారాన్ని సైతం వదులుకొని నాలుగు సంవత్సరాల ముందే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులను కలుపుకుంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ మరోవైపు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల సాధనకు కృషి చేస్తూ, అవసరమైన వారికి చేయూతనిస్తూ అనతి కాలంలోనే అందరివాడుగా పేరు తెచ్చుకున్న ఆయన తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో జెండా పాతుతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసరాజు చేరికతో రాజంపేట నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు, అభిమానులకు నూతనోత్సాహం పుంజుకుంది. ఐతే టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఎందరో ఆశావహుల మధ్యన ఆయనకు టిక్కెట్ దక్కుతుందో లేదో వేచి చూడాల్సిందే..!

ఘనంగా వీరాంజనేయ స్వామి

వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-గాలివీడు:మండలంలోని పేరంపల్లె పంచాయతీలో నీ తాతిరెడ్డి గారి పల్లెకు సమీపంలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి అష్టదశ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుగుతున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు శని వారంతో ప్రారంభమై సోమవారంతో ముగియను ఉన్నాయని ఆలయ ధర్మకర్తలు తాతిరెడ్డి వనితారెడ్డి వెంకటరామిరెడ్డిలు పేర్కొన్నారు శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం అర్చన హోమం నిర్వహించారు.సాయంత్రం హనుమాన్ చాలీసా పఠనం అయ్యప్ప స్వామి అంబలం పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

స్త్రీ నిధి రికవరీపై దృష్టి పెట్టండి: ఏజీఎం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలవారీగా డ్వాక్రా సంఘాలు బ్యాంకుల ద్వారా స్త్రీనిధి డబ్బులు తీసుకున్న గ్రూపులు మోటివేట్ చేసి రికవరి సొమ్మును ఖాతాలలో జమ చేసే విధంగా వీఓలు, వెలుగుసిబ్బంది కృషి చేయాలని స్త్రీ నిధి జనరల్ మేనేజర్ రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు సిబ్బంది, వీఓలు, జిల్లా అధికారులు గూగుడు డిపిఎంహెచ్ఎన్ మాధవి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఏపీఎం ప్రకాష్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తుందని, ఆ రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లిస్తూ సంఘాలను బలోపేతం చేసుకుంటే మరింత అవకాశాలు ఎక్కువ నిధులు సంఘాలకు వస్తాయని అన్నారు. కొన్ని సంఘాలు బ్యాంకులకు రుణాలు కట్టకపోవడం శ్రీనిధి నిధులు కూడ చెల్లించకపోవడంతోనే కొన్ని సంఘాలు వెనుకంజలో ఉన్నాయని, వాటిని రికవరి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వారి సిబ్బంది ఈఓలు తదితరులు పాల్గొన్నారు.

జె.బి.వి.యస్ ది ప్రిసెర్వెర్ సేవ సమితి ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎయిడ్స్ మహమ్మారిని దేశంలో ఉండకుండా పారదోలేసిన బాధ్యత యువత పైన ఉన్నదని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ కేంద్ర మణికంఠ అన్నారు. జె.బి.వి.యస్ ది ప్రిసెర్వెర్ సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక బాలికల కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ డేని సందర్భంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడంలో ఎన్నో విజయాలు సాధించినా ఇంకా అనేకమంది దీని బారిన పడుతున్నారని అలాంటి వారికి అవగాహన కలిగించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రభుత్వ బాలికల కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి యువత ఎయిడ్స్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎయిడ్స్‌పై ప్రచారం చేయాలని యన్.యస్.యస్. ప్రోగ్రాం ఆఫీసర్ షకీలా, గోవింద్ రెడ్డి అన్నారు. మరో అతిథిగా స్ప్రెడ్ స్మైల్ వ్యవస్థాపకులు సైలా భాను, యన్.యస్.యస్ వాలంటీర్, జే.బి.వి.ఎస్ ధి ప్రిసర్వర్ సేవ సమితి వ్యవస్థాపకులు అశోక్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎంత ప్రాణాంతకరం అయినా దానికి భయప డవలసిన అవసరం లేదు అని అన్నారు దీనికి తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి బారిన పడకుండా తప్పించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యన్.యు. యస్. ప్రోగ్రాం ఆఫీసర్ గోవిందా రెడ్డి, యన్.యస్.యస్ వాలంటీర్స్ సోలమన్, లక్ష్మీకాంత్, మునివర్ధం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి జిడి నోటిఫికేషన్‌పై ఉచిత అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని శ్రీ వెంకట సాయి కోచింగ్ సెంటర్‌లో ఈనెల 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు ఎస్.ఎస్.సి జిడి నోటిఫికేషన్ పై ఉచిత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ టి.దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, మూడు సంవత్సరాల వయసు 23 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. 26,146 పోస్టులకు జాతీయస్థాయిలో కానిస్టేబుల్ (ఎస్.ఎస్.సి జిడి) నందు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. గత నోటిఫికేషన్ సమయంలో శ్రీ వెంకట సాయి కోచింగ్ సెంటర్ అభ్యర్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు. టీచింగ్ నందు 24 సంవత్సరాలు అనుభవం ఉన్న అధ్యాపకులు భాష చే మూడు రోజులపాటు ఈ ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9346734795 అనే సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-కమలాపురం : నగరంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సాయంత్రం ఘనంగా అయ్యప్ప స్వాములు కలిసి అయ్యప్ప స్వామి గ్రామోత్సవంనీ నిర్వహించారు. నగరంలోని ప్రధాన రహదారుల వరకు గ్రామస్తులు ఘనంగా కొనసాగింది. దారి పొడుగునా బాణాసంచా పేలుళ్ల మధ్య అయ్యప్ప స్వామి భజనలతో, కన్నె స్వాముల కలశాలతో, ముత్తైదువుల దీపారాధనలతో ఘనంగా గ్రామోత్సవం జరిగింది. గురుస్వామి నరసింహ ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో 200 పైగా మంది మాలాధారణ స్వాములు. భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలను పాడారు.

బీసీల మనుగడ చంద్రబాబుతోనే సాధ్యం

బీసీ సాధికారత కమిటీల స్టేట్ కోఆర్డినేటర్ షేక్‌షావలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : బీసీల మనుగడ చెందాలన్నా రాజకీయ ఎదుగుదల కావాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని బీసీ సాధికారత కమిటీల స్టేట్ కోఆర్డినేటర్ షేక్‌షావలి అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాధవరం గ్రామంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య గృహంలో బీసీ సాధికార సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని టీడీపీ బీసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు జగన్ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు లేకపోవడం వలన బీసీలు లబ్ధి పొందలేదని బీసీలకు అన్యాయం జరిగిందని బీసీలకు రాజకీయ ఎదుగుదల లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య, రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు పిపి రమణ, ఒంటిమిట్ట టీడీపీ ఉపాధ్యక్షులు నడింపల్లె మౌలా, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ శ్రీహరి, బాలకృష్ణ, నామాల వెంకటసుబ్బయ్య, ఆలూరి ప్రసాద్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా వైట్ మున్సిపల్ పార్క్



విశాలాంధ్ర-రాయచోటి:సర్వాంగ సుందరంగా వైట్ మున్సిపల్ పార్క్ ఉందని ఎంపి మిథున్ రెడ్డి అన్నారు. శనివారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తో కలసి వైట్ మున్సిపల్ పార్క్ ను ఎంపి మిథున్ రెడ్డి పరిశీలించారు. పార్క్ నిర్మాణంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి అభినందనీయమంటూ ఎంపి మిథున్ తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మదన మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

ముస్లిం మైనారిటీ అవగాహన సమావేశానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: ముస్లిం మైనార్టీల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట పట్టణ కేంద్రంలోని న్యూఆంధ్ర కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్రాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజంపేట నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ప్రారంభిస్తారని, గద్దెనెక్కి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా, కనీసం కార్పొరేషన్‌కి నిధులు కేటాయించలేదని విమర్శించారు. అంతేకాకుండా ఉర్దూ పాఠశాలను మూసివేసి, గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉర్దూ ఉపాధ్యాయుడిని కూడా నియమించకపోవడం దారుణమన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉర్దూ డీఎస్సీ నిర్వహించి 1100 పోస్టులను భర్తీ చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా తెలుగుదేశం హయాంలో ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేశారని,ఇమామ్ లకు 5000, మ్యూజిన్‌లకు 3000 గౌరవ వేతనం కూడా ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లాస్థాయి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం: టీడీపీ ఇంచార్జి భూపేష్

విశాలాంధ్ర -మైలవరం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపేష్ అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దొమ్మర నంద్యాల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా భూపేష్ మాట్లాడుతూ రాష్ట్రములో అప్పులు పెరుగుతున్న అభివృద్ధి చెందడం లేదని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం పలు పార్టీలకు చెందిన 25 కుటుంబాలను కండువా కప్పి టీడీపీ లోకి కండువా వేసి ఆహ్వానించారు. గ్రామంలో ప్రవేశించిగానే ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీలో చేరిన వారిలో జింక శివశంకర్, రాజశేఖర్, నాగరాజు, శంకర్, శివ, సోమశేఖర్, మాకం బ్రహ్మం, నాగరాజు, కుబేర, రాము, నరేంద్ర, రాజా, రాము, మురళి, నాగ సుబ్బరాయుడు, నాగమయ్య, ప్రసాద్(బుజ్జి)నాగరాజు, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి నెమలి రాజారెడ్డి,శ్రీనివాసులు, రాంప్రసాద్, చైతన్య రెడ్డి, గోపాల్,నాగ లక్ష్మయ్య, పల్ల ప్రసాద్, ఇమామ్ హుస్సేన్, సల్మాన్, రసూల్,భాష, సుధాకర్, లక్ష్మీ నరసయ్య, రాఘవ, హుస్సేన్ పీర్, పెద్దన్న, ,నాగరాజు, షరీఫ్,కృష్ణారెడ్డి, భాష, నూర్ భాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం పనులను పరిశీలించిన ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లాలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను శనివారం ఎంపీ మిదున్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామపంచాయతీ నక్కలవాండ్లపల్లి వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి క్రికెట్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. స్టేడియానికి వచ్చే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనం వెల్లి విరిసెల మొక్కలు పెంచాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పనుల పురోగతిపై రెవిన్యూ, ఆర్అండ్బి, మున్సిపల్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీ ఏర్పాటు పై చర్చించి వాకింగ్ ట్రాక్, పిచ్ నిర్మాణంపై తగు సూచనలు జారీ చేశారు. గ్రౌండ్ మొత్తం పచ్చదనంతో గడ్డిని నింపాలన్నారు.

ఆగి ఉన్న ద్విచక్ర వాహనాదారుడుని ఢీ కొన్న ఆర్టిసి బస్సు

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండలం బెస్తపల్లి దగ్గర ఆగి ఉన్న ద్విచక్ర వాహన దారుడు రామచంద్ర నాయక్ ను తిరుపతి నుంచి సుండుపల్లికి వస్తున్న ఆర్టిసి బస్సు ఢీ కొట్టడంతో తీవ్రంగాగాయపడ్డారు.గాయపడిన రామచంద్ర నాయక్ ను ఆసుపత్రికి తరలించేందుకు 108 కు ఫోన్ చేసినప్పటికీ సకాలంలో సంఘటన స్థలానికి చేరుకోకలేక పొయ్యింది 108 వాహనం. మానవత స్వచ్ఛంద సంస్థ వారికీ చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన మానవత అంబులెన్స్ చోదకుడు చంటి ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని రామచంద్ర నాయక్ ను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . అక్కడి వైద్యులు వారికీ ప్రాథమిక వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలంటూ సూచించారు.గాయపడిన రామచంద్ర నాయక్ డి వాయిల్ దొడ్డి బిడికి గా గుర్తించిన పోలీసులు.జరిగిన సంఘటన పై కేసు నమోదు చేసిన సుండుపల్లి పోలీసులు .ప్రమాదం జరిగిందని సమాచారం ఇచ్చిన వెను వెంటనే సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి చేర్పించిన మానవత సభ్యులకు ,అంబులెన్స్ చోదకుడు కి వారి కుటుంబ సభ్యులు స్థానికులు ప్రసంసాభినందనలు తెలియజేశారు.

చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో

ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మ సముద్రం పంచాయతీ దేవలాల మిట్టలో వెలసివున్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,మిన్నంరెడ్డి మండల మానవతా చైర్మెన్ గంగిరెడ్డిలు ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మలాదారులకు శనివారం మానవతా చైర్మెన్ మిన్నమరెడ్డి గంగిరెడ్డి ఆధ్వర్యంలో 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ శివ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు 41 రోజులపాటు ఏర్పాటు చేయడం విశేషం మండల కేంద్రం తో పాటు చుట్టుపక్కల దగ్గరగా ఉన్న అయ్యప్ప స్వామి మాలాదారులు ప్రతిరోజు శివాలయం దగ్గరకు వచ్చి భిక్ష చేయటం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మారాదారులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-రాయచోటి:సంబేపల్లి మండలం, నారాయణ రెడ్డి పల్లి గ్రామం తిరుమల రాయుని గుట్ట శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు 15 అడుగుల శ్రీ శ్రీ శ్రీ అభయ హస్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పూజలు హోమాలు నిర్వహించారు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు దేశ భక్తి దైవ భక్తి పై అపార నమ్మకం కలిగేలా వివరించారు. హనుమాన్ చాలీసా పుస్తకాలు పంపిణీ చేశారు. భక్తులకు స్వామి వారి ప్రసాదం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అయోధ్య శ్రీరామ జన్మభూమిలో జరగబోయే 'ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం భవ్యంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించండి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని కలెక్టరేట్ నందు శనివారం ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించేందుకు ఏర్పాటుచేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ప్రారంభించారు. అనంతరం, జిల్లా కలెక్టర్ ఈవీఎం ప్రదర్శన కేంద్రంలో ఉన్న కొంతమంది ప్రజలకు ఓటు వేసే విధానాన్ని ఓటు వేయించి వివరించారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటరు, పోలింగ్ యూనిట్ మీద ఉన్న పేర్లలో తాను ఎన్నుకోవాలనుకున్న వ్యక్తి పేరుకు ఎదురుగా ఉన్న నీలిరంగు బటన్ ను నొక్కినప్పుడు ఓటు వేసినందుకు గుర్తుగా ఎరుపు రంగు బల్బు వెలుగుతుందని, అనంతరం ఓటరు ఎంచుకున్న అభ్యర్థి సీరియల్ నెంబరు, పేరు, గుర్తు, తదితర వివరాలతో కూడిన బ్యాలెట్ కాగితం వీవీ ప్యాట్ మిషన్ నందు ఏడు సెకండ్ల పాటు చూపించబడుతుందని వివరించారు. ఓటు వేసినందుకు గుర్తుగా శబ్దము వినపడకపోయినా లేదా ఎరుపు రంగు బలుపు వెలగకపోయినా, ముద్రించబడిన కాగితం చూపించకపోయినా, సంబంధిత పోలింగ్ అధికారికి ఓటర్లు తెలపాలని సూచించారు. ఈవీఎం ప్రదర్శన కేంద్రంలోకి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించాలని ప్రదర్శన కేంద్రంలో ఉన్న సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఏవో బాలకృష్ణ, ఎలక్షన్ సెల్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఓటును పరిశీలించుకున్న తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఓటర్ల జాబితాలో తన ఓటు ఉందోలేదోనన్న సందేహంతో శనివారం ఓటును పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పరిశీలించుకున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి బిఎల్ఓ గంగిరెడ్డిని అడిగి ఓటు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో 219 పోలింగ్ కేంద్రంలో సీరియల్ నంబరు 937 వద్ద తన పేరున్నట్లు తులసిరెడ్డి తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఓటు హక్కు కల్పిస్తుందన్నారు.ఐదేళ్లకొకసారి నిర్వహించే ఎన్నికలకు ఓటు వజ్రాయుధమన్నారు. కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుచేసుకోవాల్సిందిగా కోరారు.

బేకరీ స్వీట్ షాపు పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ మాట్లాడుతూ ఆహార పదార్థాల తయారీలో ఉత్పత్తిదారులు కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు నాణ్యత ప్రమాణాలు కరువయ్యాయి ఎర్రముక్కపల్లిలోని శాంతి సాగర్ ప్రక్కన ఉన్నటువంటి ప్రముఖ బేకరీ స్వీట్ షాప్ దుర్వాసన వస్తున్నటువంటి స్వీట్ బన్నులను విక్రయిస్తున్నారు. ప్రజలు వాటిని కొనుగోలు చేసి అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నది. తక్షణమే వీటిపై ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ చేపట్టి అధికారులు చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ మీడియా సమావేశంలో పేర్కొన్నారు వీటిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య రాజంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా చేరిన ఆశలకు ఇండక్షన్ ట్రైనింగ్

విశాలాంధ్ర -కడప : కొత్తగా చేరిన ఆశలకు ఇండక్షన్ ట్రైనింగ్ మరియు 6 అండ్ 7 మాడ్యూల్ గురించి మల్టీపర్పస్ సోషల్ సర్వీస్ సొసైటి ప్రాంగణము నందు 20.11.23 నుండి రెండు 12 2023 వరకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ ట్రైనింగ్ లో మాత శిశు సంరక్షణ కమ్యూనికేబుల్, మాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, వ్యాధి నిరోధక టీకాలు మరియు ప్రజలకు ఇచ్చు వివిధ సేవలు గురించి ట్రైనర్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ ట్రైనింగ్ అనంతరము జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు, డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ డి ఐ ఓ డాక్టర్ శశిభూషన్ రెడ్డి డిపిఎంఓ వారి చేతులమీదుగా ఆశలకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగినది . భారతి హెచ్ ఈఓ, అరుణకుమారి డి సి హెచ్ ఎన్ రుతమ్మ ,సుకన్య, ధనలక్ష్మి సిహెచ్ఎన్ లో కుమారి హెచ్ ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది .ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నకు డెమో సెక్షన్ వారు వేణు, ఆశ కోఆర్డినేటర్ మరియు పిఓడిటిటి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ

విశాలాంధ్ర-గాలివీడు:మండల కేంద్రములోని గాలివీడు పెద్ద చెరువు కట్టపైన ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నందు శనివారం రాత్రి గురుస్వాముల అధ్వర్యంలో అంబులం పూజ ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.అంబులం పూజ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం ఎంతో గానో ఆకట్టుకొంది.అయ్యప్పకు వినాయకుని,సుబ్రమణ్యం స్వామి విగ్రహాలు ప్రత్యేక అలంకరణ గావించారు. అంబులం పూజలో ఏర్పాటుచేసిన 18 మెట్ల మండపం అయ్యప్ప స్వామి భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ పూజ కార్యక్రమంలో గురు స్వాములు వెంకట రమణ స్వామి,సుబ్బారెడ్డి స్వామి,వెంకట స్వామి,అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఇంటి నిర్మాణం-అడిగితే బెదిరింపులు

విశాలాంధ్ర –కడప : కడప నగరంలో ఆక్రమణలు ఎక్కువవుతున్నాయి. ఏ స్థాయిలో చేసేవారు ఆ స్థాయిలో చేస్తున్నారు. కొందరు పెద్దపెద్ద ఆక్రమణలకు పాల్పడుతుంటే మరికొందరు చిన్న చిన్న స్థలాలు సొంతం చేసుకుంటున్నారు. అక్కడ నిర్మాణాన్ని చేపడుతున్నారు. కడప నగరం ఇందిరానగర్ లో ఇలాంటి తంతే ఒకటి చోటుచేసుకుంది.ఇందిరా నగర్ లో ఒక రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతోంది .ఆయనకు అక్కడ ప్రభుత్వం స్థలం ఇచ్చిందా !ఇచ్చి ఉంటే రోడ్లో ఎలా ఇస్తుంది అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు లో ఇల్లు కడితే రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయని వీధిలో ఉండేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఇక్కడ ఇల్లు కడితే రాకపోకలు ఇబ్బంది కదా అని ఇల్లు కట్టే వ్యక్తిని ప్రశ్నిస్తే ఆయన వారికి సరైన సమాధానం చెప్పకుండా బెదిరిస్తున్నట్లు సమాచారం. దీంతో స్థానికులు ఆ నిర్మాణం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ నిర్మాణం సక్రమా!అక్రమా అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది .రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు చేపడితే రహదారికి వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని న్యాయం చేయాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు. మరి రెవెన్యూ అధికారులు ఈ నిర్మాణం పై ఏ విధంగా స్పందిస్తారు. రోడ్డు సమస్య లేకుండా ఇలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది వేచి చూడాలి.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : విద్యుత్ వినియోగదారులకు మరియు గ్రామ ప్రజలకు తెలియ జెయునది ఏమనగా మీచుంగా తుఫాన్ వలన వర్షాలు, గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కొందరివి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయి మరియు స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయి.సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయి. స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకండి. మరియు ఆక్వా రైతులు, ఏరియేటర్స్ ను ముట్టుకోనరాదు.విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాగే మీ ఇంటికి సంబంధించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వెలాడే ఇనుప తీగలను కానీ, కరెంట్ స్తంభాలను కానీ,ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండి. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్త, వాహనాలలో వెళ్లేటప్పుడు జాగ్రత్త, అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... దయచేసి విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడండి. కావున ఏదైనా విద్యుత్ సమస్య వుంటే,తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైనయిన్స్పెక్టర్ కు కానీ లైన్ మాన్ కు కానీ, సబ్ స్టేషన్స్ కు కానీ, ఏఈ దృష్టికి కానీ, 1912 కు కానీ తెలియజేయాలని ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

వృషభాచలేశ్వరస్వామి ఆలయానికి రక్షణ కల్పించండి: బిజెపి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పాపాఘ్ని నదీ తీరాన వెలసిన ప్రాచీనకాలంనాటి వృషభాచలేశ్వరస్వామి ఆలయానికి రక్షణ కల్పించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు. ఆ మేరకు ఆయన శనివారం సీఐ చాంద్‌బాషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృషభాచలేశ్వరస్వామి ఆలయానికి కోట్లాది రూపాయల విలువచేసే ఆస్తులున్నాయని, అందులో ఏటా కోటి రూపాయల ఆదాయం వస్తున్నా ఆలయ అభివృద్ధిలో పురోగతిలేదన్నారు. స్వామి వారి ఆలయానికి రక్షణ కరువైపోవడం దారుణమన్నారు. దేవస్థానం అధికారులు వారికి రావాల్సిన వేతనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని, ఆలయ అభివృద్ధి విషయంలో ఏ మాత్రం చొరవ చూపలేదని తెలిపారు. ఆలయానికి ఏడు సీసీ కెమెరాలు ఉన్నా అక్కడ హుండీని పగులగొట్టి సొమ్ము దోచుకోవడడం చూస్తుంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టమవుతోందన్నారు. బూడిదగుంటలో 506లో 73సెంట్లు భూమి ఆక్రమణకు గురైతే అధికారులు పట్టించుకున్న దాఖలాలు కన్పించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం కలుగజేసుకుని ఆలయ అభివృద్ధితో పాటు రక్షణ కల్పించాలని వినతిపత్రంలోకోరినట్లు ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, మండలశాఖ అధ్యక్షుడు సునీల్‌కుమార్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, దొంతు సుమన్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆరోగ్య పథకాలు మరియు నేషనల్ ప్రోగ్రామ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-కడప : ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య సంచాలకుల (రీజనల్ డైరెక్టర్) వారి కార్యాలయం నందు డాక్టర్ రత్నకుమారి రీజనల్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో జోన్ -4 కు సంబంధించిన వైద్య మరియు ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న డెమో లకు మరియు డిప్యూటీ డెమో లకు రాష్ట్ర ఆరోగ్య పథకాలు మరియు నేషనల్ ప్రోగ్రామ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు ఏవైనా అడ్వర్స్ న్యూస్ పేపర్ కు వచ్చినట్లయితే వెంటనే స్పందించి రీజాయిండర్స్ స్టేట్ కు పంపించవలెనని మరియు ఐఇసి మెటీరియల్ వచ్చిన వెంటనే పిహెచ్‌సిలకు డిస్ట్రిబ్యూట్ చేయవలెనని చెప్పడం జరిగినది. ఈ సమావేశమునకు కడప ,అనంతపురం, కర్నూలు ,చిత్తూరు, అన్నమయ్య, మరియు సత్యసాయి జిల్లాల నుండి డెమోలు, డిప్యూటీ డెమోలు మరియు రీజనల్ ఆఫీసులోని డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు అథావుళ్ళ, బత్తినయ్య, వనీషా, రవికుమార్ ,ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల:: పులివెందుల పట్టణంలో శనివారం అయ్యప్పస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప మండల పూజ పురస్కరించుకుని స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి ఆలయ నుంచి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో మణికంఠస్వామికి అభిషేకాలు, పడిమెట్ల పూజ నిర్వహించారు. ఏటా కార్తీకమాసంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో అయ్యప్ప భక్తులు రంగులు చల్లుకుంటూ కేరింతల మధ్య గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం బిక్ష ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు అన్ని మండలాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలిరావడంతో శరణుఘోష మార్మోగింది. అయ్యప్ప భక్తులతో పాటు సాధారణ భక్తులు కూడా అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

క్యాంపస్ సెలక్షన్‌లో కేఓఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కెఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్‌లో కెఓఆర్ఎం విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారని కెఓఆర్ఎం కరస్పాండెంట్ లిఖిత రెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన పల్లె టెక్నాలజీస్ వారు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్‌లో మా కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచినరని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రెడ్డి మురళి, మరియు కేఓఆర్ఎం అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం:ఎంపిపి

విశాలాంధ్ర-అట్లూరు : మండలాభివృద్ధికి అందరం కలిసి సమిష్టిగా పనిచేద్దామని అట్లూరు మండలా ధ్యక్షురాలు పొత్తపి రమాదేవి పేర్కొన్నారు. అట్లూరు స్థానిక శ్రీ శక్తి భవన్‌లో ఎంపీడీవో సుజాతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ అధికారులు నాయకులు కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను కూడా ముందుంటానన్నారు. అనంతరం మండల అభివృద్ధిపై శాఖల వారీగా సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఇలు సుధాకర్ రెడ్డి, రవితేజ, ఎలక్ట్రికల్ ఏఈ విజయ్ కుమార్, ఏవో రామకృష్ణయ్య, ఏపీఎం సురేష్ బాబు, వైద్యాధికారి హమీద బేగం, ఏపీవో జై చంద్ర, ఈవో ఒపిఆర్డి శివప్రసాద్, హౌసింగ్ ఏఈ సత్తిబాబు, సూపరెండెంట్ ఆనంద్ బాబు, ఎంపీటీసీలు, కొండూరు బొవిళ్ల లక్ష్మీదేవి, ముత్తుకూరు బుర్రి. నిర్మల, కుంభగిరి, మద్దెల. చిన్న గంగయ్య, కో ఆప్షన్ సభ్యులు, షేక్ మహబూబ్ బాషా సర్పంచులు వరికుంట రమణ, కుంభగిరి, గంగమ్మ, కామసముద్రం ఆర్వి పాల్గొన్నారు.

భూ హక్కు చట్టంపై చర్చా వేదిక

విశాలాంధ్ర-నందలూరు :: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 2023 భూ హక్కు చట్టం తీసుకుని వచ్చిన చట్టంపై నందలూరు బార్ నందు బార్ అధ్యక్షులు దాసరి నరసింహులు ఆధ్వర్యంలో ఈ చట్టం పైన చర్చా వేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ ఇది ప్రజల యొక్క భూహక్కులకు విఘాతం కలిగించే చట్టమని, ఇందులో పేద వారికి న్యాయం జరగదని, ఒకవేళ పేదవారు తమ భూ హక్కులను పొందాలంటే సివిల్ కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందే వారిని ఇప్పుడు ఈ చట్టం వల్ల సామాన్య ప్రజలు సివిల్ కోర్టు ద్వారా న్యాయం పొందే వీలు కలగదని అన్నారు. వీటి వలన చాలామంది రైతులకు కూడా నష్టం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ చట్టాన్ని పునః పరిశీలించి సివిల్ కోర్టు ద్వారానే సామాన్య పౌరుడికి న్యాయం పొందేటట్లు చట్ట సవరణ చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏజిపి షమీ ఉల్లా ఖాన్, గౌబ్బిళ్ళ సుబ్బరామయ్య ,హెచ్ ఆనంద్ కుమార్, ముంగిమోహన్, అలీ, మీనా, నూరుఅహ్మద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

విశాలాంధ్ర - సుండుపల్లె : విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం అని మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్ లు తెలిపారు. శనివారం మండలంలోని రాయవరం ప్రాథమిక ఉన్నత ఉర్దూ పాఠశాలకు ఐఆర్ఎస్ అధికారి సత్యనారాయణ గౌడ్ రూ.55వేల రూపాయలతో అందించిన కంప్యూటర్ ను వైస్ ఎంపీపీ రెడ్డమ్మ ప్రారంభించారు. కంప్యూటర్ విద్య విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్యను అందించాలని అన్నారు. విద్యార్థులు అందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా నాణ్యమైన భోజనం అందించాలని కోరారు.కంప్యూటర్ కు నెట్ సేవలను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు, పిఆర్ టి యు మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్, కరీం భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎస్పీకి అఖిలపక్ష నేతల వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్రమ కేసులు ఎత్తివేయాలని వివిధ రాజకీయ పార్టీలు-ప్రజా సంఘాలతో ఏర్పడిన" అఖిలపక్ష కమిటీ"ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్, ఎస్పిని కలిసి యాకూబ్ సాహెబ్ మసీదు స్మశానానికి సంబంధించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కలసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కడప నగరంలో రోడ్ల విస్తరణ పేరుతో చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలకు తాము ఎవ్వరము వ్యతిరేకులము కాదన్నారు. రోడ్ల విస్తరణలో భాగంగా సమాధులు ఉన్నటువంటి స్మశాన స్థలాన్ని 12 నుండి 15 అడుగుల మేర స్వాధీనం చేసుకోవడానికి వ్యతిరేకిస్తూ అధికారులకు మరియు మైనారిటీ శాఖ మంత్రి అంజాద్ బాషాకి విజ్ఞప్తి చేశాము. చర్చలు జరిపి అందరి ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటామన్న మునిసిపల్ అధికారులు విస్తరణలో భాగంగా ఎవరికీ తెలపకుండా జెసిబితో మసీదుకు సంబంధించిన కొంత భాగాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయమై వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ వారు ముందస్తు అరెస్టులు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ నేరాలు చేసినట్లుగా వివిధ సెక్షన్లు పెట్టి 445/2023 46/2023గా 27 మందిపై రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. అక్రమ కేసులు బనాయించారు. సదరు కేసులు ఎత్తివేయా ల్సిందిగా అఖిలపక్ష కమిటీగా కోరారు. జాయింట్ కలెక్టర్‌ని మరియు ఎస్పీని కలసిన వారిలో పిడిపి లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ ఎస్‌ఏ సత్తార్, అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సిఆర్‌వి ప్రసాద్, సిపిఐ వెంకటశివ, సిపిఎం రామ్మోహన్, బిఎస్‌పి గురప్ప, డిఎంకె సుబ్బరాయుడు తదితరులు కలవడం జరి గింది. ఈ విషయంలో అధికారుల నుండి సరియైన స్పందన రాని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చర్యలు చేపడతామని హెచ్చరించి విన్నవించారు.

మహిళను వేధించిన కానిస్టేబుల్‌ను విధుల నుంచి తొలగించాలి

ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మహిళలను అసభ్యంగా లైంగికంగా వేధించిన కామాంధుడికి సహకరించిన రైల్వే కోడూరు సిఐ మధుసూదన్ రెడ్డిని మహిళా కానిస్టేబుల్ రేవతి లను విధుల నుంచి తొలగించి న్యాయ విచారణ చేపట్టాలని ఏపీ మహిళా సమాఖ్య అన్నమయ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్రమ్మ, అధ్యక్షురాలు సంద్యాల సరోజమ్మ,సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి మరుస కృష్ణవేణి తదితరులు డిమాండ్ చేశారు. శనివారం ఓబులవారిపల్లి మండలంలోని బాధితులు పేరూరు వెంకటేశు, భార్య దుర్గమ్మ నివాసం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ తన కూతురు కనిపించుట లేదని ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోకపోవడంతో జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకుపోయామన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు విచారించగా హైదరాబాదులో ఉందని తెలుసుకొని ఆమెను తీసుకురావడానికి అక్కడికి వెళ్లిన కానిస్టేబుల్ భాస్కర్ మహిళా కానిస్టేబుల్ రేవతి ఆమెను అసభ్యంగా మాట్లాడారని బాధితులు పేర్కొన్నారు. అంతేకాకుండా కానిస్టేబుల్ భాస్కర్ లైంగిక వేధింపులతో అసభ్యంగా మాట్లాడిన ఆమె లొంగటం దునకు నానా బూతులు తిడుతూ బలవం తం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దుర్గమ్మకు జరిగిన అన్యాయాన్ని పేరూరు వెంకటేశు ఆయన కూతురు సిఐ కి మొరపెట్టుకొని హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ మా భార్యను వేధించాడని సిఐ దృష్టికి తీసుకుపోగా సిఐ బాధితులనే అసభ్యంగా మాట్లాడి భయభ్రాంతులకు గురిచేశాడ న్నారు. కానిస్టేబుల్ భాస్కర్ తప్పును కప్పిపుచ్చి సహకరించిన సీఐ మధుసూదన్ రెడ్డిపై, మహిళా కానిస్టేబుల్ రేవతి లపై జిల్లా ఎస్పీ విచారణ చేపట్టి సిఐ మరియు కానిస్టేబుళ్లను విధులు నుంచి తొలగిం చాలని లేనిపక్షంలో బాధితులకు అండగా నిలబడి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.

8 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

ఏఐటియుసి జిల్లా కన్వీనర్ నాగేశ్వరి

విశాలాంధ్ర -సుండుపల్లె : ఎనిమిది నుండి జరిగేటువంటి నిర్వాధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ నాగేశ్వరి, జిల్లాకు కన్వీనర్ సరోజమ్మ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమ్ములు చేయాలని కోరుతూ జరిగేటువంటి సమ్మెను జయప్రదం చేయాలని వీరబల్లి స్థానిక ఎంపీడీవో కార్యా లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలకు రాజకీయ వేధింపుల ఆపాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాల పట్ల చిత్తశుద్ధిని చాటుకోకపోతే రాబోయే ఎన్నికలలో కార్మికుల సత్తా చాటుతారని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ వీరబల్లి మండల కమిటీ సభ్యులు దుర్గ తులసి అనురాధ విజయ రాణి కుమారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌డే

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఉత్సాహభరితంగా జరిగింది. తొలుత శ్రీ సరస్వతీదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. డిగ్రీ ఫైనలియర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరంలోకి అడుగిడుతున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల కలయిక చూపరులను ఆకర్షించింది. ప్రిన్సిపల్ డా.ఎం.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలలో నిలవడం ద్వారా తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఈశ్వర్‌రెడ్డితో పాటు లోకేశ్వర్‌రెడ్డి, విజయదుర్గాదేవి, భగవతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగం మెటీరియల్ గ్రామాలకు చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడారంగం మెటీరియల్ కిట్లను మండల పరిషత్ కార్యాలయానికి చేరినట్లుగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డిలు పరిశీల చేసి వాటిని గ్రామాలకు అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలవారీగా యువతీయువకులు క్రీడారంగంలో ప్రోత్సహించి ఆడుదాం ఆంధ్ర క్రీడారంగంలో ప్రోత్సహిస్తున్నారని, గ్రామంలో ఉన్న యువతీ యువకులు ప్రారంభంతో పాల్గొనేవారు తమ ఆధార్‌కార్డు ద్వారా సచివాలయంలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 15వ తేది నుండి ఫిబ్రవరీ 3వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సచివాలయం కన్వీనర్ జోగయ్య, వైకాపా నాయకులు సుబ్బరాజు, ఓబులేసు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన సోలార్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని తూముకుంట సోలార్ పవర్ ప్రాజెక్టులో సెక్యూరిటీ గార్డులు వేతనాల కోసం రెండవ రోజు కూడా ధర్నా నిర్వహించారు.సోలార్ పవర్ ప్రాజెక్ట్ నందు సెక్యూరిటీలుగా విధులు నిర్వహిస్తున్న తమకు నెలవారి వేతనాలు బోనస్ లు సక్రమంగా ఇవ్వకుండా వేదిస్తున్నారని ఆరోపించారు.గతంలో సెక్యూరిటీ ఏజెన్సీ వారు ప్రతినెలా క్రమంగా వేతనంతో పాటు అలవెన్స్ అందజేసేవారని తెలిపారు.మేము కేవలం నెలవారి వచ్చే వేతనాలతోనే జీవనం సాగిస్తున్నామని ప్రతినెల ధర్నా చేస్తే తప్ప వేతనాలు ఇవ్వడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే అధికారులు స్పందించి తమ వేతనాలు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విభేదాలు, గొడవలతో గాడితప్పిన మదనపల్లి మున్సిపల్ పాలన

విశాలాంధ్ర-మదనపల్లి: మున్సిపాలిటీ అమడ దూరం పట్టణ అభివృద్ధి కుంటు పడినట్లు టీడీపీ రాజంపేట పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నవాజ్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజాల మధ్య కొద్దిరోజులుగా విభేదాలు ఉండడంతో పాలన గాడి తప్పిందన్నారు. చైర్ పర్సన్ ఆదేశాలను కౌన్సిలర్లు బేఖాతర్ చేయడంతో వివాదం ముదిరిందన్నారు. ఎమ్మెల్యే అండదండలతో కౌన్సిలర్లు చైర్ పర్సన్‌పై ఎదురుదాడి చేస్తున్నారన్నారు. దాంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయి అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు ఉపయోగి స్తున్నారని ఆరోపించారు. సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు ఉపయోగిస్తుండడంతో దళిత వార్డులు, కాలనీల్లో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, నవీన్ చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ తో అరుణ్ ఐస్ క్రీమ్ పార్లర్ దగ్ధం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని చిత్తూరు రోడ్డు మార్గంలో ఉన్న అరుణ్ ఐస్ క్రీమ్ పార్లర్, హట్సన్ మిల్క్ పార్లర్ నందు విద్యుత్ షార్ట్ కట్ తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఆ పార్లర్లో అరుణ్ ఐస్ క్రీమ్ ఫ్రిజ్లు పైన పిటిపిలు దగ్ధమయ్యింది. సమాచారం తెలుసుకున్న పీలేరు అగ్నిమాపక శాఖ అధికారి మస్తాన్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక కేంద్రాధికారి మస్తాన్ ఆధ్వర్యంలో సిబ్బంది హేమాద్రి రెడ్డి,. శ్రీనివాసులు,. వెంకటేష్, షకీల్ వెళ్లి మంటలను పూర్తిగా అదుపు చేశారు.

గర్భవతి సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర-పీలేరు:గర్భిణీ కాలములో ప్రతినెల తప్పని సరిగా ప్రభుత్వ వైద్యనిపు ణులతో ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య గర్భిణీ స్త్రీలకు సూచించారు. శనివారం తలుపుల పి. హెచ్.సి వైద్యాధికారి ఆదేశాల మేరకు ఒంటిల్లు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు "ఆరోగ్య పరీక్షలతో- అమ్మ క్షేమం" అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాలతో కూడి న మేలైన పౌష్టికాహారం తీసుకోవాలని,పగటిపూట అదనంగా రెండు గంటల పాటు విశ్రాంతి,రాత్రిపూట 8గంటలు. నిద్ర, వ్యక్తిగత శుభ్రత లాంటి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆసుపత్రి కాన్పు ప్రయోజనాలు గుర్తించాలని కొండయ్య గర్భిణీస్త్రీలకు సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.యన్.యం. వసుంధర,సి. హెచ్.ఓ.నాగముత్యం, అంగ న్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై అవగాహన

విశాలాంధ్ర-గుర్రంకొండ: ఓటర్ల స్పెషల్ క్యాంపెడేను శనివారం నిర్వహించారు ఓటర్ల జాబితా సవరణ కొత్త ఓట్లు చేర్పులు మార్పులు చేరుకులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుర్రంకొండ పట్టణంలోని 14 బూత్ నుండి 21 బూత్ వరకు క్యాంపెయిన్ నిర్వహించారు అందులో బిఎల్ఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ మాజీ ఎంపీటీసీ ఎజాజ్ అహ్మద్ పంచా యతీ కార్యదర్శి మనీ నిసార్ మహిళా పోలీస్ మైమున్ పుష్పా తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్టులో చేర్పులు మార్పులు

విశాలాంధ్ర-కలికిరి:ప్రభుత్వం ఆదేశాలు పరంగా ఈరోజు కలికిరి మండలం చదివేవాళ్ళపల్లి పోలింగ్ బూత్‌లో బీఎల్ఓ సమక్షంలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు మార్పులు చేర్పులు గురించి ప్రజలకు అవగాహన మరియు కొన్ని సూచనలు చేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో చాలా మంది ఓటర్లు ప్రజలు వచ్చి తమ ఓటు గురించి చర్చించి నమోదు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు బిఎల్ఓ సిబ్బంది లు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ధార్మిక చైతన్యం

విశాలాంధ్ర-పీలేరు:వచ్చే ఏడాది జనవరి 22వ తేది హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరామచంద్రుని భవ్యమైన మందిర నిర్మాణం అయోధ్యలో పూర్తి చేసు కొని విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్న శుభ గడియలు పురస్కరించుకొని గ్రామ గ్రామాన ధార్మిక చైతన్యం కల్పించి హిందూ సమాజంలో విశ్వాసం నింపడానికి హిందూ ధార్మిక సమ్మేళనాలు ఏర్పాటు చేయడం జరు గుతుంది. అందులో భాగంగా శనివారం సమరసత సేవా ఫౌండేషన్ - ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 12.00 గం టల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు "హిందూ ధార్మిక సమ్మేళనం" జరిగింది.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట, బండెన్న స్వామి పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న రాష్ట్ర ధర్మ ప్రచారకులు ముద్దు సాయిరాం మాట్లాడుతూ మన సనాతన ధర్మాన్ని రక్షనే ధ్యేయంగా సమరసత ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు.గ్రామ గ్రామాన దేవాలయం కేంద్రంగా హిందూ ధర్మప్రచారం చేస్తూ ప్రజలలో ధార్మిక, సామాజిక, చైతన్యం కలిగిస్తూ హిం దూ ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి హిందువు పైన ఉందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా కోలాట, తాళ భజనలు, చెక్క భజనలను ప్రదర్శించారు. అంతకుముందు 150 మంది భజన కళాకారులతో "జై శ్రీరామ్" నినాదాలతో, భగవత్ స్మరణతో శ్రీరాముని చిత్రపటంతో పురవీధులలో నగర సంకీ ర్తన జరిగింది. మధ్యాహ్నం కార్తీక మాస సామూహిక భోజన కార్యక్రమం జరిగింది.ఈ సమ్మేళనానికి విచ్చే సిన వారందరూ సాంప్రదాయ దుస్తుల్లో హాజర య్యారు. పై కార్యక్రమంలో ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ చీపాటి వెంకటరమణారెడ్డి, జిల్లా కన్వీనర్ వీరబల్లి శ్రీధర్ రాజు, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, మండల మహిళా కన్వీనర్ రమాదేవి,భజన బృం దాలు, దేవాలయ కమిటీలు, వినాయక మండపాల నిర్వహణ బృందాలు, మాలా ధారణ గురువులు మరియు శిష్యులు, పారాయణ బృందాలు, శ్రీవారి సేవకులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

బిఎల్ వో కేంద్రాల వద్ద వైసీపీ,టిడిపి నేతల సందడి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా పరిశీలన నిమిత్తం ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అధి కారులు, బి ఎల్ ఓ లు, ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ,టిడిపి పార్టీలకు చెందిన నాయకులు సందడిగా కనిపించారు.మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల ఇరు పార్టీల నాయకులు పర్యవేక్షించి మార్పులు చేర్పుల పట్ల సూచనలు చేశారు. తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్ ఎప్పటికప్పుడు నమోదు, ఓటర్ల పరిశీలన గురించి అన్ని కేంద్రాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. కొన్ని కేంద్రాలలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు కలసి ఆప్యాయంగా ఒకరితో ఒకరు మాట్లాడు కోవడం జరిగింది.మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, మదన్ మోహన్ రెడ్డి, షాయద్, హర్షద్ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, నాయకులు మూని వెంకటరమణ, కోసూరి చంద్రమౌళి, సయ్యద్ బాషా, చాను, సైదు, కువైట్ సయ్యద్ భాష, సాదిక్,తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్..

విశాలాంధ్ర-వాల్మీకి పురం:సహకార బ్యాం కు సేవలను ప్రజలు, ముఖ్యంగా రైతులు సద్వినియోగం చేసు కోవాలని సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్ అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో బ్యాంకు సిబ్బంది, రైతులు, వ్యాపారస్తులు, తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి సహ కార బ్యాంకు అందిస్తున్న సేవలను తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆర్టికే చైర్మన్ నీళ్ల భాస్కర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం ఇరువురు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గము నుండి సహకార శాఖకు మంత్రిగా నల్లారి అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర చైర్మన్‌గా నల్లారి తిమ్మారెడ్డి గతంలో చేసిన సేవలనుకొనియాడారు. ప్రతి ఒక్కరూ సహకార బ్యాం కుకు సహకరించి, సదుపాయాలను సద్విని యోగం చేసు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ శేఖర, బ్యాంకు మేనేజర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఐ.సీ.టీ.సీ కౌన్సిలర్‌గా లోకేష్

విశాలాంధ్ర- వాల్మీకి పురం :గత 12 సంవత్స రాలుగా వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ సిటిసి లింక్ ఏఆర్టి కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న లోకేష్ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులైనవారిని అనేక సేవలు అందించడం జరిగింది. వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమంతో పాటు, వారి పట్ల మనోధైర్యం కల్పించారు.లోకేష్ ను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేశారు.

5 లీటర్ల సారాయి స్వాధీనం: ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు:అందిన సమాచారం మేరకు పీలేరులోని ఇందిరమ్మ కాలనీ వద్ద దాడులు చేశారు. ఇదే గ్రామానికి చెందిన మూడే వెంకట లక్ష్మమ్మ 05 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీ.ఐ. గురుప్రసాద్ తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ఈబి, ఎస్ ఐ.లక్ష్మి నర సయ్య,హెడ్ కానిస్టేబుల్ మునిసుందర, సిబ్బం దిలు లోకేష్, సుధాకర్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త

విద్యుత్ ఎగ్జిక్యూటివ్ అధికారిమునిచంద్ర

విశాలాంధ్ర-పీలేరు : విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్త గా ఉండాలని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ అధికారి మునిచంద్ర పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాటలాడుతూ విద్యుత్ వినియోగదారులకు మరియు గ్రామ ప్రజలు ముఖ్యంగా మిచంగ్ తుఫాన్ వలన వర్షాల, గాలులు,వల్ల రైతులకు సంబంధించిన కొం రివి కరెంట్ మోటార్లు మునిగి వుంటాయి. మరియు స్టార్టర్స్, డబ్బాలు తడిసివుంటాయి. సర్వీసెస్ వైర్స్ డామేజెస్, అవుతాయి. స్తం బాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు,కావున వాటిని ముట్టుకొనే ప్రయత్నం కాని, దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయకండి.విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాగే మీ ఇంటికి సంబందించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వెలాడే ఇనుప తీగలను కానీ, కరెంట్ స్తంభాలను కానీ,ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ, ముట్టుకొనే ప్రయత్నం చేయకండి. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్త, వాహనాలలో వెళ్లేటప్పుడు జాగ్రత్త, అలాగే తడిచేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోకండి. విద్యుత్ షాక్ తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది...

కావున ఏదైనా విద్యుత్ సమస్య వుంటే,తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే ,మీ లోకల్, లైనయిన్స్పెక్టర్ కు కానీ లైన్ మాన్ కు కానీ, సబ్ స్టేషన్స్‌కు కానీ, ఏఈ దృష్టికి కానీ, 1912 కు కానీ తెలియజేయండి. దయచేసి ముట్టుకోకండి అని తెలిపారు.

ఆదిత్య కళాశాల విద్యార్థులు కు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర- మదనపల్లి : ఆదిత్య ఇంజనీరింగ్ కళా శాలలో డ్రైవ్ నిర్వహించారు. బీటెక్ నాలుగో సంవత్స రం చదువుతున్న విద్యార్థులకు ట్యాప్ అకాడమీ బెంగ ళూరు డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో 15 మంది ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక య్యారు ఈ డ్రైవ్‌లో టాప్ అకాడమీ హెచ్ ఆర్ సుఫి యా ఖాన్ పాల్గొన్నారు. డ్రైవ్ లో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయలు ప్యాకేజీ అందనుంది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలిం గారెడ్డి వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ మనోజ్ కుమార్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ పి .లోకేష్ ముని కుమార్ ఇతర విభాగాధిపతులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మిట్స్ కళాశాలలో సైన్స్ అన్వేషణపై పోటీలు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ అన్వేషణ పోటీ లను విద్యార్థులకు నిర్వహించి నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నాథన్ తెలిపారు. కలశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగం నిర్వహించింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ లలో విద్యార్థులకు ఉన్న ఆలోచనలు, అభివృద్ధి చేసిన నూతన ఆవిష్కరణలను ఈ పోటీలలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అగస్త్య ఫౌండేషన్ సహ కారంతో కళాశాలలో నిర్వహించినట్లు ఆయన అన్నారు. కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి భాస్కర్, అగస్త్య ఫౌండేషన్ పాల్గొన్నారు.ఇలాంటి నూతన ఆవిష్కరణలు ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. విద్యార్థులు వారి ఐడియాలతో నూతన ప్రాజెక్ట్ చేయ డానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు. మొత్తం 74 బృందాలు 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, ఇన్స్టి ట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కో ఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

విశాలాంధ్ర-పీలేరు:ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా రాదు వస్తే రోగి పరిస్థితి ఏంటి అనే, ప్రాథమిక సమాచారం ప్రతి ఒక్కరూ అవగాహనతో పొంది, తనను తాను ఎయిడ్స్ వ్యాధి నుండి రక్షించుకోవాలని, డాక్టర్ రమేష్ రెడ్డి తెలియజేశారు.శుక్రవారం "ప్రపంచ ఎయిడ్స్ డే" పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి అధ్వర్యములో గ్రామంలోని పురవీధుల గుండా హై స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ పై అవగాహన కలిగి తనను తాను కాపాడుకుంటూ ఇతరులకు అవగాహన కల్పించి, ఈ దిశగా సమాజానికి తనవంతు సామాజిక సేవ చేస్తానని,విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి పుర కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, సిఆర్పి అశోక్, పర్యవేక్షకులు కృష్ణయ్య ఏఎన్ఎం ఫామ్మునిసా,సి. హెచ్.ఓ.లు లావణ్య,కుముదా, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఉర్దూ కవి సమ్మేళనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కె.అబ్దుల్ మజీద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు కడప ఐటిఐ దెగ్గర ఉన్న ఇక్బాల్ రైస్ మిల్లు సందు మగ్బుల్ మంజిల్‌లో ఉర్దూ కవి సమ్మేళనం మరియు ఉత్తమ ఉర్దూ కవులకు సన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి మగ్బుల్ అహ్మద్ తెలిపారు. సభ అధ్యక్షుడు అల్తాఫ్ హుసేన్ (ముంబయి) ముఖ్య అతిథులుగా నజీర్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ స్టేంట్ కాంగ్రెస్ పార్టీ, నూర్ మహ్మద్(హైదరాబాద్) వ్యాఖ్యతగా అంజుమన్ తరఖి ఉర్దూ జిల్లా శాఖ అధ్యక్షుడు సత్తార్ ఫైజి వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ కవులు సాహితి అభిమానులు పాల్గొనాలని కన్వీనర్ జమీల్ అహ్మద్ కొరారు.

ఉజ్వల కనెక్షన్లు పేదలకు వరం లాంటిది

విశాలాంధ్ర- రామాపురం: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ కనెక్షన్లను పేదలకు వరం లాంటిదని ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కల్పనాయుని చెరువు గ్రామ సచివాలయాల్లో శనివారం ఎంపీడీవో హైదర్ వల్లి ఆధ్వర్యంలో విక్షిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డులను డాక్టర్ వినోద్ కుమార్ ఉజ్వల గ్యాస్ లు ప్రభాకర్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ సివి సుబ్బారెడ్డి లో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ పథకం పిఎమ్‌జెఎవై అని ఈ ఇన్సూరెన్స్ వల్ల ప్రతీ కుటుంబానికి ఐదు లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వైష్ణవి మండల ఉపాధ్యక్షురాలు నాగరాణి బాబు. వెంకట్రాంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి. కృష్ణయ్య వైద్యాధికారి వినోద్ కుమార్ ఈఓపిఆర్ డి ఉషారాణి అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం: పుత్తా

టిడిపిలో పలు కుటుంబాలు చేరికలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చిన్నచపల్లి గ్రామంలో పలు కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. ఆయా గ్రామాలలో జరిగిన బాబు ఘూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం తెలుగుదేశం బాధ్యులు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో సుమారు 100 పైగా కుటుంబాలు తెలుగుదేశంలో చేరాయి. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం పలుకుతూ వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి మాజీ ఉపయం పీపీ వాసుదేవ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య కంకర సుబ్బారెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి

విశాలాంధ్ర -కడప : కడప మండలము నందు శనివారం నాడు మండల వ్యవసాయ అధికారి ఎస్వి సురేష్ కుమార్ రెడ్డి కడప మండలం నందు జరుగుచున్న పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా రైతులకు, రైతులు రబీలో రైతుల సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు కచ్చితంగా చేయించుకోవాలని తెలియజేసినారు. రబీలో పంటలు సాగు చేసినటువంటి రైతులందరూ బాధ్యతగా తీసుకొని వేసిన ప్రతి పంటను తప్పకుండా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు కచ్చితంగా చేయించుకొనవ వలెనని తెలియజేయుచున్నారు. ఈ కార్యక్రమం నందు ఏ ఈ ఓ లు పావని, మెహరాజ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులోని సరస్వతి నగర్‌లో కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు సీకే దీన్నే జడ్పిటిసి నరేన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా చేపట్టారు. యువ నాయకుడు ప్రదీప్ కుమార్ రెడ్డి బీసీ నాయకులు నిత్య పూజయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పై వారు మాట్లాడుతూ 16వ వార్డులోని అంగన్వాడీ పాఠశాల యందు కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమని ఆ పాఠశాలకు గ్యాస్ స్టవ్, ఒక బీరువా, వంట సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సాయి పవన్ కుమార్ రెడ్డి (పండు భాయ్) అన్నమయ్య, ఐసిడిఎస్ అధికారులు రమాదేవి, నాగరత్నమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలపై 'జంబాపురం' ప్రచారం

బాబు ఘూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీపై అవగాహన -పార్టీ విజయమే లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు జంబాపురం రమణారెడ్డి గత కొన్ని రోజులుగా అనంతపురం పట్టణంలో బాబు ఘూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని తెదేపా మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలపై అక్కడి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. అనంతపురం అర్బన్ 6వ క్లస్టర్ పరిధిలోని నాయీబ్రాహ్మణ కాలనీలో గడపగడపకు వెళ్లి వివరించడం జరుగుతోంది. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు టీడీపీ పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించడం తమకు సంతోషాన్ని కలిగిస్తోందని ఈ సందర్భంగా జంబాపురం రమణారెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జరగనున్న ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ప్రభాకర్ చౌదరి విజయానికి భాసటగా నిలవడం ద్వారా రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని రమణారెడ్డి ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో 6వ క్లస్టర్ పరిశీలకులు జెఎం బాష, ఇన్‌చార్జి రాజారావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి నాగేంద్రతో పాటు ప్రవీణ్, అంజి,గౌసియా, మల్లేష్, నరేష్ తదితరులు కూడా ఉన్నారు.

ఈ నరకయాతన ఇంకెన్నాళ్లు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో అధ్వానంగా ఉన్నరోడ్లనుచూసి ఈ నరకయాతన ఇంకెన్నాళ్లని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి ప్రశ్నించారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో అధ్వానంగా ఉన్న రహదారులను శనివారం ఆయన టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో కొన్ని ప్రాంతాలల్లో రహదారులు నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి ఉందన్నారు. మరికొన్ని ప్రాంతాలల్లో చినుకు పడితేచాలు చిత్తడవుతుందన్నారు. ప్రధాన రహదారులు కూడా అధ్వానంగా ఉండటంతో వాహన చోదకులు, పాదచారులు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్వానంగా ఉన్న ఈ రహదారులలో ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వాపోయారు. మరి ఈ నాలుగున్నరేళ్ల పాలనలో అధికారులు ఏమిచేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అద్వానంగా ఉన్న రహదారులకు మరమ్మతులు చేపట్టకపోతే రోడ్లు భవనాల కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మైనార్టీ మండల కన్వీనరు తెలంగాణ వలి, మహ్మద్, ఇనయతుల్లా, పోతిరెడ్డి శివ, భానుకిరణ్, మాజీ ఆర్మీ అధికారి రెడ్డెయ్య, శ్రీనివాసులు, డక్కా రమేష, గోగుల మారుతి తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - మైదుకూరు : నూతన గృహప్రవేశంలో పూజలు నిర్వహించిన మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర వారి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో పార్టీలకతీతంగా అందరిని భాజా భజంత్రీలతో ఆహ్వానించడం జరిగింది.గృహ ప్రవేశం కొత్త ఇల్లు గృహము కట్టుకున్న తరువాత అందులోకి ప్రవేశించే ముందు జరుపుకొనే పండుగ. హెూమం, నవగ్రహాలకు శాంతి, సత్యన్నారాయణ స్వామి వ్రతం, బంధువులకు, స్నేహితులకు విందు, గోవుతో ముందుగా ఇల్లు తొక్కించడం మొదలైనవి దీనిలోని ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర దంపతులతో ఉదయం నుండి పూజలు నిర్వహించి అగ్నిహెూత్ర యాగం చేపట్టి గృహప్రవేశం ప్రారంభించడం జరిగింది. వచ్చినటువంటి అతిథులను మాచన్నూరు చంద్ర గౌరవ ప్రదంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

సాఫీగా సాగిన సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం

విశాలాంధ్ర-వీరబల్లి : వీరబల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ సాఫీగా ముగిసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో మల్లేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి డ్వామా పిడి మద్దిలేటి పాల్గొని సామాజిక తనిఖీ బృందం వారు సభలో చదివి వినిపించిన ఫీల్డ్ అసిస్టెంట్ల పనుల వివరాలను పరిశీలించారు. సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో కెళ్ళి కూలీలను విచారించి పనుల వద్ద కెళ్ళి పరిశీలించి సుమారు ఏడు కోట్ల రూపాయలు సంబంధించిన పనులను చేసి కూలీలకు పనులు కల్పించడం సంతోషదాయకమన్నారు. రైతులకు పండ్ల సాగుపై అవగాహన కల్పించాలి అంటూ ఉపాధి సిబ్బందికి తెలిపారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి వెంటనే పనులు కల్పించాలని వారికి తెలియ జేశారు. ఈ బహిరంగ సభలో ఎస్ఆర్పి చంద్రమోహన్ ఏపీవో నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల సవరణ కార్యక్రమం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అరవపల్లి 97 పోలింగ్ కేంద్రాన్ని శనివారం మండల తాసిల్దార్ వై.ఏ.సత్యానందం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ లేవల్ ఆఫీసర్‌లకు తగు సూచనలు యివ్వడం జరిగింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఓటర్లు నేడు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్నామని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ. డిప్యూటీ తాసిల్దార్ మోహన్ ఆర్ ఐ సుశీల్ కుమార్ సర్వేయర్ ఓబయ్య, విఆర్వో రాజు, బూత్ లెవల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 800మందికి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల్లోకెల్ల అన్నదానం గొప్పదని, పేదలకు కడపునిండా భోజనం పెట్టినపుడే తనకు తృప్తిని ఇస్తుందని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రతి ఒక్కరు పేదలను, యాచకులను తమకు తోచినంత సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని మాడపూర్ గ్రామపంచాయతీలోని కొనరజు పల్లి గ్రామానికి చెందిన గంపల చిన్న ఎల్లయ్య (39)గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల గేటుకు రాత్రి ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన గ్రామంలో జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చేనేత, హస్త కళలను ప్రోత్సహించాలి

మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగయ్య యాదవ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చేనేత, హస్తకళల ప్రదర్శన, అమ్మకాలను ప్రోత్సహించాలని కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్ కోరారు. శనివారం టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ కళాజ్యోతి హ్యాండ్ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా హస్తకళ చేనేత ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. అటువంటి వారి కళలను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు.సొసైటీ సెక్రటరీ వెంకయ్య మాట్లాడుతూ హైదరాబాద్ బ్లాక్ ప్రింటింగ్ బెంగాలీ కాటన్, మంగళగిరి, నారాయణపేట, ధర్మవరం, పోచంపల్లి, లక్నో చికెన్ చీరలు మొదలగునవి. కలంకారి, మంగళగిరి, చీరాల చేనేత వస్త్రాలు, డ్రస్ మెటీరియల్, బెడ్ షీట్స్, ముత్యాల ఆభరణాలు, గోల్డ్ కవరింగ్, కొండపల్లి చక్క బొమ్మలు, ఫుడ్ ఐటమ్స్, జైపూర్ పెయింటింగ్స్, తిరుపూర్ గార్మెంట్స్, హస్త కళా వస్తువులను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రదర్శన అమ్మకాలు ఈ నెల 17 వరకు కొనసాగుతాయని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను, హస్త కళలను ప్రోత్సహించాలని కోరారు.

బెనర్జీపై దాడి చేసిన నిందితులు అరెస్ట్:డీఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైసీపీ కార్యకర్త బెనర్జీపై కత్తితో దాడి చేసిన కేసులో ముద్దాయిలు భరత్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ అక్టోబరు 28వ తేది గాంధీరోడ్డులో వైసీపీ కార్యకర్త బెనర్జీపై కత్తితో దాడి చేసిన భరత్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డిలు అప్పటి నుండి పరారీలో ఉన్నారన్నారు. శనివారం కొర్రపాడు రోడ్డు మల్లేలమ్మ గుడి వద్ద భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఒక పథకం ప్రకారమే బెనర్జీపై దాడి చేసినట్లు తమ విచారణలో వెల్లడి అయ్యిందన్నారు. భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలు ప్రవీణ కుమార్‌రెడ్డి వద్ద ఉండేవారని, ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకే దాడి జరిగిందన్నారు. పరారిలో ఉన్న భరత్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలకు ఇప్పటివరకు ప్రవీణ్‌రెడ్డి రాయచోటికి చెందిన సిద్ధారెడ్డి ఆర్థిక సహాయంతో పాటు వారు తలదాచుకునేందుకు సహకరించారన్నారు. నిందితులకు సహకారం అందించడము నేరమని అన్నారు. అరెస్ట్‌చేసిన ముద్దాయిలను రిమాండ్‌కు పంపుతున్నట్లు డీఎస్పీ నాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు ఇబ్రహీం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కులు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి బాధితులకు పంపిణి చేశారు. శనివారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రొద్దుటూరులో కోట్ల రూపాయలు నిధులను ముఖ్యమంత్రి మంజూరుచేశారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద వివిధ రకాల జబ్బులకు ట్రీట్‌మెంట్ తీసుకున్న 11మంది బాధితులకు రూ.12లక్షల 11వేలు నిధులు మంజూరుఅయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్ పాతకోట వంశీధర్‌రెడ్డి, పిట్టాబాలాజి, గోపవరం మాజీ సర్పంచ్ దేవిప్రసాద్‌రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ 9వ వార్షికోత్సవాలు- ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలో భగత్ సింగ్‌నగర్ ఎర్రజెండా నాయకత్వంలో భూ పోరాటం చేసిదాదాపు 8 సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నరని బద్వేల్ పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు 2016 డిసెంబర్ రెండో తేదీన భూ పోరాటం చేశారని కాలనీ ఏర్పడే దాదాపు దశాబ్ద కాలం అవుతున్నప్పటికీ అధికారులు వారికి మౌలిక వసతులు కల్పించడం లేదని పేదలు నివాసం ఉన్నచోట అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. శనివారం సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులోని భగత్ సింగ్ నగర్ నందు ముందుగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవాడు రెండు సెంట్లు ఇంటి స్థలం అడిగితే లేదని చెప్పే రెవిన్యూ అధికారులు ఉన్న భూకబ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలను విస్మరించడం సరైనది కాదని ఎనిమిది సంవత్సరాలుగా ఎందుకు వానకు తడుస్తూ పాముల మధ్య తేల మధ్య నివాసం ఉంటున్న పేదలపై వివక్ష చూపకుండా మౌలిక సౌకర్యాలతో పాటు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణం బాగా అభివృద్ధి చెందిందని చెబుతున్న వారికి ఈ పేదలు దౌర్భాగ పరిస్థితి ఈ అధికారులకు పాలకవర్గానికి కనబడలేదా అని ఆయన అన్నారు ఇప్పటికైనా పాలకవర్గం అధికార వర్గం పేదల పైన కనికరం చూపి వారికి ఇంటి నెంబర్లు మౌలిక వసతులతో పార్టీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, కే సి బాదుల్లా ఏరియా సహాయ కార్యదర్శి మస్తాన్ పట్టణ కార్యదర్శి పెదుళ్ళపల్లి బాలు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు జిల్ నరసింహ. పెంచలయ్య. విజయమ్మ. నాగేష్. సంజీవ్ ఇమ్మానుయేల్ పట్టణ నాయకులు మునిరత్నం రవణ సలోమి, సుబ్బారెడ్డి ఏసన్న నవనీతమ్మ, ఓబులమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

వడ్డి వ్యాపారుల వేదింపులకు తట్టుకోలేక కనిపించని వ్యాపారి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో లైసెన్స్ లేని అధిక వడ్డి వ్యాపారుల వేదింపులు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి.సంబందిత అదికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన వడ్డి వ్యాపారుల వేదింపులు పెరిగి పోయాయి. ఇంత ఘోరం జరిగుతుంటే సంబంధిత అధికారులలో చలనం లేక పోవడం దారుణం. తిరుపతి రోడ్డులోని శిద్దేశ్వర సినీమా థియేటర్ వెనుక భాగంలో పాత ఇనుప సామానుల అంగడి వ్యాపారి నారాయణ స్వామి వడ్డి వ్యాపారుల వేదింపులు తట్టుకోలేక పారిపోయాడా,లేక కిడ్నాప్ చేశారా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలననే వడ్డి వ్యాపారుల వేదింపులు పెరిగి పోయాయని స్థానికులు అక్కడక్కడా చర్చించుకుంటున్నారు. శ్రీలక్ష్మి ప్యారడైజ్ సినిమా థియేటర్ దగ్గర పాత ఇనుప సామానుల అంగడి నడుపుతూ సుమారు 20, 30 మందికి ఉపాధి కల్పించి ఆదుకొంటున్న మోహన్ రాజుపై ఇదే రకమైన వడ్డి వ్యాపారుల దాడులు కొనసాగుతున్నాయి. మోహన్ రాజు కుటుంబం మొత్తం పోలీస్‌స్టేషన్ వద్ద ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమౌతున్నట్లు సమాచారం.ఇదే విధంగా నెల క్రితం వడ్డి వ్యాపారుల వేదింపులకు తట్టుకోలేక సత్యనారాయణ రాజు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.వడ్డి వ్యాపారుల వేదింపులు పెరిగిపోయి తట్టుకోలేక భాదితులు అందరూ పోలీసుల దృష్టికి తీసుకుపోయినట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి అధిక వడ్డిలకోసం వేధించే వారి కఠిన చర్యలు తీసుకోక పోతే పోలీస్టేషన్ వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమౌతున్నట్లు సమాచారం. గతంలో వడ్డి వ్యాపారుల వేదింపులుపై కడప, అన్నమయ్య జిల్లాల పోలీసు ఎస్పీల దృష్టికి తీసుకుపోయారు.గతంలో వడ్డి వ్యాపారులకు కోడూరు పోలీస్ స్టేషన్‌లో కొంత మందికి కౌన్సెలింగ్ కూడా ఇవ్వడం జరిగింది. అయినా వడ్డి వ్యాపారులలో మార్పు రాలేదని సమాచారం.

బాలసుబ్రమణ్యంకు డాక్టరేట్

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ధన్య టీవి ఛానల్ సీఎండీ నక్కోళ్ల బాలసుబ్రమణ్యంకు డాక్టరేట్ ప్రధానం చేశారు. కమీషన్ క్రిస్టియన్ గ్లోబల్ ఐజీసీయు యుగాండ దేశంలోని గ్లోబల్ మినిస్ట్రీ అండ్ డిసిఫిల్‌షిప్ ఇన్‌స్టిట్యూట్ అంతర్జాతీయ సంస్థలతో అనుబంధం మరియు గుర్తింపు పొందింది. ఈ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ సర్టిఫికేట్ వ్యవస్థాపకుడు చాన్స్‌లర్ యొక్క ముద్ర మరియు సంతకంతో మంజూరు చేసింది. విద్య, సోషల్, సైన్సెస్, మెడిసిన్, హ్యూమన్‌రైట్స్, హ్యూమనిటి, థియాలజీ. క్రిస్టియన్ మినిస్ట్రీ మరియు మిషన్ రంగాలలో గౌరవ డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారు.

మందులు సక్రమంగా వాడితే టిబి నయం అవుతుంది

జిల్లా టిబి సమన్వయకర్త గంటా శివశంకర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : టిబి ఉన్న వ్యక్తులు సక్రమంగా మందులు, పౌష్టికాహారం తీసుకుంటే ఆరునెలల్లో టిబి నయం అవుతుందని కడప జిల్లా టిబి సమన్వయకర్త గంటా శివశంకర్ అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండల కేంద్రంలోని స్థానిక పీహెచ్‌సీలో పీహెచ్‌సీ అధికారి డా.హిమశ్వేత ద్వారా టిబి వ్యాధిగ్రస్తులకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ పంపిణీకి ఎస్‌టిఎస్ సుబ్బరాయుడు, ఎస్‌టిఎస్ ప్రసన్నకుమారి, టిబి హెచ్‌వి శ్రీధర్, పిఎంహెచ్‌ఎస్ వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు ఉన్నవారు రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళ జ్వరం, బరువు తగ్గుట,నొప్పులు ఇవన్నీ టీబి వ్యాధిగ్రస్తులకు తుంపర్ల ద్వారా మరొకరికి వ్యాపిస్తుందన్నారు. పౌష్టికాహారం తీసుకుంటే ఇమ్యునిటీ వస్తుందని 3కేజీల రాగిపిండి, ఒకటిన్నర కేజీ కందిబేడలు, కేజీ వేరుశనగ పప్పు, ప్యాకెట్ ఆయిల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పీహెచ్‌సీ వైద్యసిబ్బంది, ఆశకార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీవో రామకృష్ణ రెడ్డి



విశాలాంధ్ర -రాజంపేట : ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రామకృష్ణ రెడ్డి సూచించారు. శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని శనివారం కొత్త బోయినపల్లిలో నిర్వహిస్తున్న ఓటర్ల సవరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఓటు కార్డులో ఉన్న తప్పులను సవరించుకోవాలని సూచించారు.

గత పాలకులపై నిందలు వేయడం సరికాదు

మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అభివృద్ధి చేయకుండా, తన అసమర్థనను కప్పిపుచ్చేందుకే గత తెలుగుదేశం పార్టీపై, నాయకులపై నిందలు వేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న శ్రమ వల్లే ఈ మాత్రం ప్రొద్దుటూరు పట్టణం బాగుందని, డబ్బు మీద ఉన్న శ్రద్ధ ఎమ్మెల్యేకు అభివృద్ధిపై లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే చేసే అవినీతిలో అధికారుల హస్తం ఉండటం వల్ల క్రింది స్థాయి అధికారులను దండించలేకున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, టప్పా మహబుబ్‌బాష, పల్లా శంకర్‌నారాయణలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె మండలంలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బూడిదేటిపల్లి సమీపంలో మాచిరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన చంద్ర నాయక్ కు ఆర్టిసి బస్సు డీ కొన్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. తిరుపతి నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు సుండుపల్లి నుండి ఇంటికి వెళ్తున్న ద్విచక్ర వాహనదారున్ని ఢీ కొనడంతో కాలు విరిగినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతికి తరలించినట్లు తెలిపారు.